205) కన్నడగౌళ

ప॥ నీవు నన్ను రక్షించితే నింద నీపై బడదు । భావించి నన్నేళ్ళైనా బ్రదికించుకొనవే ॥

****************************************************************************************************



****************************************************************************************************

చ॥ సంతతము నన్నెంచితే సర్వాపరాధి నేను । యెంత నీ వేమిచేసినా నంత కర్హత ।
అంతటిలోక జననియైనలక్ష్మి జూచి కాని । అంతరాత్మ నిన్ను జూచియైనా మన్నించవే ॥

చ॥ కల వెన్నైనా దప్పులు కనుగొన నావల్ల । చెలగి యందుకు బ్రాయశ్చిత్తము లేదు ।
అలి నాభుజము చక్రలాంఛనము చూచి కాని । అల నానోరిమంత్రమైనా జూచి యేలుమీ ॥

చ॥ మతి నిన్నె ఱిగేనంటే మదోన్మత్తుడ నేను । గతి యేది నాకు శ్రీవేంకటగిరినాయక ।
సతతము నీబిరుదు సారెకు జూచి కాని । ప్రతిలేనిదయ్యైనా భావించి చేకొనవే ॥